దరహాసరేఖ ఉదయించదు ప్రతి విషయంలోను నిక్కచ్చిగా వుండటము నిరుత్సాహమాటంగా మాట్లాడటము ఆమె స్వభావం అందువల్ల చొరవచేసి ఆమెతో మాట్లాడేవారు తక్కువ. ఆమె పల్కరిస్తేనే ఎవ్వరైనా పలుకుతారు. ఆమె యెవరిని యెంతపనికీ అభినందించదు. అయినా ఈనాడు నీలాకుమారి వ్రాసిన కథ ఆమెకు సంతోషం కలిగించింది. ఆమెను అభినందించవలెననే అభిప్రాయం కలిగింది. ఆ సంచికను తానే స్వయంగా నీలకు యివ్వవలెననే కుతూహలం గూడా కలిగింది. అది ఆమెకు యింకను మంచి మంచి కథలు వ్రాయడానికి ప్రోత్సాహకరం కాగలదని ఆమె ఉద్దేశ్యం.

పది గంటలకు బడికిరాగానే నీలను పిలుచుకొని రమ్మని స్కూలు నౌకరును పంపించింది ప్రభావతీదేవి. నీల యింకా బడిగంట కొట్టనందున సహాధ్యాయినులతో ముచ్చట్లాడుతూ స్కూలు ఆవరణలో చెట్టుక్రింద నిలబడివున్నది. నౌకరువెళ్ళి మేనేజరమ్మగారు రమ్మంటున్నారనగానే నీల ఒక్కమాటు బెదరినట్లయి నెమ్మదిగా నౌకరు వెంటవెళ్ళి మేనేజరమ్మగారికి నమస్కారముజేసి నిలబడ్డది. ప్రభావతీదేవి నీలనుచూచి మందహాసంచేస్తూ "నీలా! ఇన్నాళ్ళనుండీ నీవు చక్కగా పాటలే పాడగలవనుకుంటున్నాము కథలుగూడా వ్రాయగలవే! నీవు వ్రాసిన కథ చదివాను బాగుంది" అంటూ పత్రిక నీలచేతిలో పెట్టింది.

మేనేజరమ్మగారివద్ద యెక్కువ మాట్లాడటం అలవాటు లేని నీల ఆ మాటలకు తత్తరపడుతూ తెల తెల బోయే ముఖంతో "నేనేమి కథ వ్రాశానండీ! ఏమీ వ్రాయలేదే" అన్నది. ఆమాటకు మేనేజరమ్మ ఆశ్చర్యంతో ఆమెవంక పరిశీలనగా చూస్తూ "ఏమిటీ నీవేమీ కథ వ్రాయలేదూ" అయితే నీ పేరుతో ఒక కథ యీ పత్రికలో వున్నదే. పైగా నీవు కథ వ్రాసినందుకు వారు పత్రికకూడా పంపారుగదా. ఇంకా కథ నాది కాదంటావేమి" అన్నది.

"నిజమేనండి; నాకు కథలు వ్రాయడం చేతగాదండీ; పాటలైతే విసుగులేకుండా నేర్చుకొని పాడతాను. తెలుగు పాఠాలు చదవడానికి మాత్రం ఒళ్ళు వంగదు" అని ఎప్పుడూ తెలుగు టీచరుగారు కోప్పడుతూనే వుంటారు. నేను కథలు వ్రాయగలిగితే ఇంకేమీ? నాకు ఆమాత్రం తెలివా?"అన్నది. నీల.

ఆమాటలకు ప్రభావతీదేవి హడిలిపోయింది సంభ్రమం, ఆశ్చర్యం, విచారం, విద్వేషం, అవమానం మొదలైన ఎన్నో భావాలు ఆమె మనసులో పెల్లుబికి ఆమెను కలచివేసినాయి. తన పాఠశాలలో తన బాలికలను తాను యెంతో జాగ్రత్తగా చూస్తున్నాననీ, తన బాలికలు ఎంతో మంచి వాళ్ళనీ, ఎంతో వినయ వివేక సంపత్తి గలవారనీ, ఆమె కెంతో నమ్మకం. అట్టి పరిస్థితుల్లో ఇది ఎట్లా సంభవించిందో

పత్రికవారు యిందులో నిరపరాధులు ఈ కథ ఈమె వ్రాసినది కాదని వారికేం తెలుసు? వారి ఏర్పాటు ప్రకారము రచయితల కిచ్చే పారితోషకము ఈమెకు పంపారు ఏవిధంగానూ నీల రచయితగా పత్రికలో కెక్కింది గనుక దానిని త్రిప్పివేసి పత్రికవారిని ఆందోళన పెట్టడ మెందుకు? నీలనే తీసుకోమందామని జవానును పంపి నీలను పిలిపించింది. ప్రభావతీదేవి మనియార్డరుఫారం నీల చేతికిచ్చి ఫలానిచోట్ల సంతకం చేయమని నీలను ఆజ్ఞాపించింది. నీల సంతకంచేసి మేనేజరమ్మగారి కిచ్చింది. పోస్టుజవాను డబ్బు మేనేజరమ్మగారి చేతిలో పెట్టి ఫారం తీసుకొని కూపను చింపి యిచ్చి వెళ్ళిపోయినాడు ప్రభావతీదేవి నీలవంకచూచి "నీలా! నీవు కథ వ్రాసినందుకు పత్రికవారు నీకు బహుమానం పంపారు తీసుకో" అన్నది.

"ఆకథ నేను వ్రాయలేదు కదండీ! నేను బహుమానం గూడా ఎట్లా తీసుకోనండీ" అన్నది నీల వేదనతో.

"ఆ సంగతి పత్రికవారి కేమి తెలుసు! వారి మర్యాద ప్రకారం వారు పంపారు. మళ్ళీ త్రిప్పివేస్తే అదో గల్లంతు గదా. ఏమో కథ నీపేరే వున్నదిగదా, పారితోషకం నీ పేరే వచ్చిందిగదా, నీవే తీసుకో" అన్నది మేనేజరమ్మ.

"అమ్మా నాకు వద్దు. నే నా డబ్బు మా యింటికి తీసుకొనిపోను. నీ కీ డబ్బు యెక్కడిదని మావాళ్ళు చంపివే

పడక కుర్చీలో కూర్చున్నది. కాసేపు పేపరు చదువుదామని ప్రయత్నించింది. కాని దేనికీ మనసు పాలుపోలేదు. నీలకు కల్గిన వంచన తనకు కలిగినట్టుగానే ఆమె మనసు పరితాపపడి పోతున్నది. తా నింత జాగ్రత్తగా వుండగా తన స్కూలులో తన స్కూలు విద్యార్థిని కింత పరాభవం జరగడ మేమిటి? నీల యీ కథను వ్రాయలేదని గట్టిగా చెప్పుతున్న దే? ఆ పిల్ల దుఃఖం చూచినా, అమాయకత్వం చూచినా ఆమె వ్రాయ లేదని రూఢిగా తోస్తున్న దే? అయితే ఇది వ్రాసిన దెవరు? ఇలా కథ వ్రాసి ఈ అమాయిక బాలిక పేరు పెట్టడానికి కారణమేమి? నీల మీద ఎవరికైనా విరోధ మున్నదా? లేక అభిమాన మున్నదా? ఇది గట్టిగా విచారించాలె అనుకున్నది. కాసిని కాఫీ నీళ్ళు గొంతులో పోసుకొని స్కూలుకు వెళ్ళింది తెలుగు టీచరును పిలిచి "నీలకు ఏమైనా కథలు వ్రాయడం వచ్చునా? అని అడిగింది. "కథలే! తెలుగు కాంపోజిషన్ వ్రాయడం వచ్చునూ? ఆ అమ్మాయికి పాటలు, పద్యాలు సంగీతం వీటిమీద వున్నధ్యాస తెలుగు మీద లేదు. వస్తుతః తెలివైనదే. కాని యీ భావగీతాలు, బండలుగీతాలు నేర్చు కోవడంలో పడి చదువు ఉపేక్ష చేస్తున్నది. ఈమధ్య సంగీ తములో ఫస్టు ప్రైయిజు వచ్చిన తరువాత ఆ గొడవ మరీ యెక్కువైంది" అన్నది తెలుగు టీచరు.

నీల చిన్న క్లాసుల దగ్గరనుంచీ తమ పాఠశాలలోనే చదువుతున్నది. ఆఅమ్మాయి మంచిది. తెలివిగలది. చక్కగా

కుంటారు, పాడుకుంటారు. వాళ్ల ప్రమేయం నీకెందుకు? బాగా ఉంటే నలుగురితో బాటు సంతోషించవచ్చును. కాని వాని నాధారంగా చేసుకొని ఒక అమాయిక బాలికకు ప్రేమలేఖలు, నీ ముఖం లేఖలు వ్రాయడమా? పైగా ఆ అమ్మాయిపేర ఆడపిల్ల వ్రాయరాని కథ వ్రాసి ప్రతికలో ప్రకటించడమా? నీకెంత ధైర్యం? దౌర్భాగ్యుడా! నీ దుశ్చర్యకు నీ కెంత శిక్ష విధించినా కొంచెమే అవుతుంది. ఈరోజున మేము తలుచుకుంటే నిన్ను జైలుకుపంపించగలం. ఏమండీ సుందరీ బాయి గారూ! కాగితాలు చూచారుగాదూ దస్తూరి ఎట్లా ఉన్నది?"

"ఒక్క అక్షరమైనా వ్యత్యాసం లేదండీ అన్నీ ఒక్క చేతిమీదుగా వ్రాయబడినట్లుగా స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయినా మీకిచ్చిన రసీదులమీదా, అతను అడ్రెసు వ్రాసిన కవరుమీద ఒక్కటే పేరు స్పష్టంగా కనిపిస్తూ ఉంటే ఇంకా సంశయ మేమున్నదండీ!"

"విన్నావా! ఇది నీవే వ్రాసినట్లుస్పష్టంగా ఋజువవుతున్నది. చిన్నవాడవు కాగలవాడవు. పెద్దవాళ్లు దలిదండ్రులున్నారు వాళ్ళ ముప్పు గడపవలసిన వాడవు. నీవు ఖైదులో పడితివా? వాళ్ళుఅన్యాయంగా చచ్చిపోతారు. నీకాఊరిలో పరపతిపోతుంది. పని పుట్టదు" అన్నది ప్రభావతీ దేవి.

అవునోయి! ఈ గొడవతో నీ జీవితంభగ్న మైపోతుంది, దాక్షిణ్యంగలవారిఅనుగ్రహంపోగొట్టుకొని పోలీసులకష్టడీలోకి

